క్లుప్తంగా

ఏయూ విద్యార్థిని మౌనికకు గోల్డ్ మెడల్


సాయిరాగ మౌనిక

ఆరిలోవ: ఆంధ్ర విశ్వవిద్యాలయంలో 2021–23 సంవత్సరంలో ఎమ్మెస్సీ సైకాలజీలో నగరంలోని అక్కయ్యపాలేనికి చెందిన తూము సాయి రాగ మౌనిక కోర్సు పూర్తి చేసి బంగారు పతకం సాధించారు. ఇటీవల విడుదలైన ఫలితాల్లో ఆమె సైకాలజీ విభాగంలో మొదటి ర్యాంక్ సాధించినట్టు విభాగాధిపతి ఎం.వి.ఆర్.రాజు తెలిపారు. ఈ ఏడాది డిసెంబర్‌లో జరగనున్న స్నాతకోత్సవంలో విద్యార్థినికి గోల్డ్ మెడల్ బహూకరించనున్నట్టు ఏయూ వర్గాలు పేర్కొన్నాయి. ఈ సందర్భంగా మౌనికను అధ్యాపకులు, కుటుంబ సభ్యులు, సహచర విద్యార్థులు అభినందించారు.

శాంతిపురంలో అన్నదానం


అన్నదానంలో పాల్గొన్న కార్పొరేటర్ గోవింద్

సీతంపేట: స్థానిక శాంతిపురంలోని సాయి గణపతి ఆలయంలో వినాయక మహోత్సవాల సందర్భంగా సోమవారం మహా అన్నదానం నిర్వహించారు. 25వ వార్డు కార్పొరేటర్ సారిపల్లి గోవింద్ ముఖ్య అతిథిగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. భక్తులు పెద్ద సంఖ్యలో అన్న ప్రసాదం స్వీకరించారు. మొకర వెంకటరావు, కె.లావణ్య, కె.పరమేశు, ఎ.అప్పారావు, చంటి, యల్లాజీరావు, ఒమ్మి ఆనంద్, శంకర్, మన్మధరావు, కనకరాజు, కనకారావు, ప్రసాద్, రామదాసు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

గంజాయి తరలిస్తున్న ముగ్గురి అరెస్ట్

10 కిలోల గంజాయి, 3 సెల్‌ఫోన్లు, రెండు స్కూటీల స్వాధీనం

సీతమ్మధార: అక్రమంగా గంజాయి తరలిస్తున్న ముగ్గురు యువకులను ఫోర్త్‌టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారు తెలిపిన వివరాలిలా.. అల్లూరి సీతారామరాజు జిల్లా, పెదబయలు మండలం, బండపల్లి గ్రామానికి చెందిన జంపరంగి శంకరరావు, శ్రీమంజునాథ, అనకాపల్లి జిల్లా కొత్తకోటకు చెందిన కె.గణేష్ కలిసి నగరానికి గంజాయి తరలిస్తున్నారు. కైలాసపురం రోడ్డులో అనుమానస్పదంగా వారు కనిపించడంతో పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా.. గంజాయి ఉన్నట్లు తేలింది. ముగ్గురిని అరెస్ట్ చేసి 10 కిలోల గంజాయితోపాటు మూడు సెల్‌ఫోన్లు, రెండు స్కూటీలు స్వాధీనం చేసుకున్నారు. ఎస్‌ఐ వెంకటరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆటో చోరీ

మర్రిపాలెం: కంచరపాలెం ఐదో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆటో చోరీకి గురైన ఘటన జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలిలా.. అప్పన్న అనే ఆటో డ్రైవరు తన ఆటోను జ్ఞానాపురం జేఎన్ఎన్‌యుఆర్ఎం కాలనీ వద్ద రోడ్డు మీద పెట్టి సమీపంలోని టిఫిన్ దుకాణం వద్దకు వెళ్లాడు. తిరిగి వచ్చి చూసేసరికి ఆటో అక్కడ లేకపోవడంతో సమీపంలో అన్ని ప్రాంతాల్లో వెతికాడు. తన ఆటో కనిపించకపోవడంతో కంచరపాలెం క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వారు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అష్టదళ పద్మారాధన నేడు

దాబాగార్డెన్స్: బురుజుపేట కనకమహాలక్ష్మి అమ్మవారికి 108 స్వర్ణ పుష్పాలతో మంగళవారం అష్టదళ పద్మారాధన నిర్వహించనున్నారు. ఉదయం 7 నుంచి 8 గంటల వరకు జరిగే ఈ ప్రత్యేక పూజలో పాల్గొనదలచే భక్తులు రూ.1,116 చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలి. వివరాలకు 0891–2711725, 2566514 నంబర్లకు ఫోన్ చేయవచ్చు.

నిరాహార దీక్ష

మర్రిపాలెం: టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు అరెస్టుకు నిరసనగా 53వ వార్డులో మాజీ కార్పొరేటర్ పాలమరశెట్టి నర్సకుమారి, శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం నిరాహార దీక్ష చేపట్టారు. మర్రిపాలెంలోని వారి నివాస ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు హాజరు కావాల్సి ఉండగా.. ఆయన రాకపోవడంతో కొంతమందిలో అసహనం నెలకొంది. గంటా విజయ్, సనపల వరప్రసాద్ తదితర నాయకులు పాల్గొన్నారు.

స్ఫూర్తి ప్రదాత మహాత్మా గాంధీ

- వైఎస్సార్‌సీపీ 'ఉత్తర' సమన్వయకర్త కె.కె.రాజు
- జాతిపిత జయంతి వేళ.. ఘన నివాళి


వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో గాంధీజీకి నివాళులర్పించి మాట్లాడుతున్న కె.కె.రాజు


గాంధీ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న ఏపీఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్

సీతమ్మధార: నేటి తరానికి స్ఫూర్తి ప్రదాత మహాత్మా గాంధీ అని నెడ్‌క్యాప్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు అభివర్ణించారు. దేశ స్వాతంత్య్రం కోసం గాంధీజీ వంటి మహనీయుల ఎనలేని కృషి ఫలితంగానే నేడు మనందరం స్వేచ్ఛ వాయువులు పీల్చగలుగుతున్నామన్నారు. 14వ వార్డు బాలయ్యశాస్త్రి లేఅవుట్‌లోని పార్టీ ఉత్తర కార్యాలయంలో సోమవారం గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కె.కె.రాజు ఆధ్వర్యంలో జాతిపిత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జీవీఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు, కార్పొరేటర్లు కె.అనిల్‌కుమార్‌రాజు, సారిపల్లి గోవింద్, ఆళ్ల లీలావతి, వి.ప్రసాద్, రెయ్యి వెంకటరమణ, కె.వి.ఎన్.శశికళ, కో–ఆప్షన్ సభ్యుడు సేనాపతి అప్పారావు, నాయకులు పేడాడ రమణికుమారి, కిరణ్‌రాజు, నీలి రవి, రత్నాకర్, పి.సునీత, జేసీఎస్ మండల కన్వీనర్లు బి.జగదీష్, అమర్‌రెడ్డి, వి.అప్పారావు, డైరెక్టర్లు, సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


49వ వార్డులో నివాళులర్పిస్తున్న డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరావు

ఏపీఈపీడీసీఎల్ కార్యాలయంలో..

అహింసను మించిన ఆయుధం లేదని ప్రపంచానికి చాటి చెప్పిన గాంధీజీ జీవితం ఆదర్శనీయమని ఏపీఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ అన్నారు. గురుద్వారా దరి సంస్థ కార్పొరేట్ కార్యాలయంలోని గాంధీ విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళి అర్పించారు. డైరెక్టర్లు బి.రమేష్‌ప్రసాద్, ఎ.వి.వి.సూర్యప్రతాప్, సీజీఎంలు, చీఫ్ జనరల్ మేనేజర్లు అచ్చి రవికుమార్‌రెడ్డి, డి.సుమన్ కల్యాణి, సింహాద్రి, బి.రమాప్రసాద్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఫోర్త్‌టౌన్ పీఎస్‌లో..

స్థానిక ఫోర్త్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో గాంధీ చిత్రపటానికి సీఐ ఎస్.విజయకుమార్ పూల మాల వేసి నివాళి అర్పించారు. ఎస్‌ఐ వెంకటరావు, మోహన్‌రావు, హెచ్‌సీ షణ్ముకరావు, బి.వరలక్ష్మి, జె.రమేష్‌కుమార్, శ్రీను, అప్పారావు పాల్గొన్నారు.

గాంధీ మార్గం అనుసరణీయం

సీతంపేట: మహాత్మా గాంధీజీ చూపిన అహింసా మార్గం అనుసరణీయమని జిల్లా ఉప విద్యాశాఖాధికారి ఎ.గౌరీశంకర్ అన్నారు. మధురానగర్ జీవీఎంసీ హైస్కూల్ ఆవరణలోని గాంధీజీ విగ్రహానికి ముఖ్య అతిథిగా ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. అహింస, సత్యం, ధర్మం వంటి ఉన్నత ఆదర్శాలను విద్యార్థులు పాటించాలని కోరారు. గాంధీజీ, మాజీ ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రిల జయంతి ఒకే రోజుని, అటువంటి మహనీయులందరినీ స్మరించుకుని వారి ఆశయాలను కొనసాగించాలన్నారు. స్కూల్ హెచ్‌ఎం డి.శాంతికుమారి, సీనియర్ హెచ్‌ఎం ఆర్.వి.వి.ఎస్.నాభూషణం, విద్యార్థులు పాల్గొన్నారు.

- జీవీఎంసీ 26వ వార్డు శాంతిపురంలోని టీడీపీ కార్యాలయంలో కార్పొరేటర్ ముక్కా శ్రావణి ఆధ్వర్యంలో గాంధీజీ చిత్రపటానికి నివాళులర్పించారు. ఆ పార్టీ వార్డు అధ్యక్షుడు ముక్కా కిషోర్, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

మురళీనగర్ పార్కుల్లో..

మురళీనగర్: మురళీనగర్ వాకర్స్ పార్కులో వాకర్స్‌క్లబ్ ఆధ్వర్యంలో గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రిల జయంతి కార్యక్రమాలు నిర్వహించారు. పార్కులోని గాంధీ విగ్రహానికి, ఎల్‌బీ శాస్త్రి చిత్రపటానికి క్లబ్ అధ్యక్షుడు పల్లా చంద్రమౌళి పూల మాలలు వేసి నివాళులర్పించారు. వాకర్స్ ఇంటర్నేషనల్ అదనపు ప్రధాన కార్యదర్శి ఆర్.సత్యనాథం, వాకర్స్ డిస్ట్రిక్ట్–101 గవర్నర్ యు.శుభ, వాకర్స్ ఇంటర్నేషనల్ కార్యదర్శి కె.ద్వారకానాథ్, వైశాఖి స్పోర్ట్స్ పార్కు అధ్యక్షుడు సనపల వరప్రసాద్, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాథం, జాలీ వాకర్ ప్రకాశరావు, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

- మురళీనగర్ వైశాఖి స్పోర్ట్స్ పార్కులో పార్కు అధ్యక్షుడు సనపల వరప్రసాద్, రొంగలి జగన్నాథం గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. 101 గవర్నర్ యు.శుభ, పార్కు కార్యవర్గ సభ్యులు, వాకర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.
- మాధవధార మహిళా వాకర్స్ క్లబ్ అధ్యక్షురాలు ఎం.శేషామణి ఆధ్వర్యంలో పార్కులోని గాంధీ విగ్రహానికి వాకర్స్ డిస్ట్రిక్ట్–101 గవర్నర్ యు.శుభ, వాకర్స్ ఇంటర్నేషనల్ కార్యదర్శి కె.ద్వారకానాథ్ పూల మాలలు వేసి నివాళులర్పించారు. వాకర్స్ పార్కు వాచ్‌మన్ కుటుంబానికి వస్త్రాలు అందించారు. కోశాధికారి సిహెచ్.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

49వ వార్డులో..

జీవీఎంసీ 49వ వార్డు కార్యాలయంలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ అల్లు శంకరరావు మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శివాలయ బోర్డు చైర్మన్ ఎస్.వెంకటరావు, ఎ.శ్రీను, ఎస్.చంద్రశేఖర్, కె.ఢిల్లీరావు, బి.శివరామ ప్రసాద్, సీహెచ్ శ్రీను, ఎస్.శ్రీను, బి.శంకర్, కె.మున్నా, బి.సరస్వతి, కె.మంగ, కార్యకర్తలు పాల్గొన్నారు.


వాకర్స్ పార్కులో నివాళులర్పిస్తున్న క్లబ్ అధ్యక్షుడు చంద్రమౌళి, సభ్యులు

- మురళీనగర్ మహిళలు, పిల్లల శాఖా గ్రంథాలయంలో లైబ్రేరియన్ వై.పద్మజ ఆధ్వర్యంలో గాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు గణిత ఉపాధ్యాయుడు శంకర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులకు చాక్‌లెట్లు, బిస్కట్లు పంపిణీ చేశారు. పాఠకులు అన్నాజీ, లక్ష్మి, భాస్కర్, కుసుమ, దుర్గమ్మ పాల్గొన్నారు.

50వ వార్డులో..

మర్రిపాలెం: జీవీఎంసీ 50వ వార్డులోని వార్డు కార్యాలయంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వార్డు నాయకులు పైడి కృష్ణారావు మాస్టర్, సునీత, సనపల నారాయణస్వామి, పైడి ప్రతాప్, వెన్నెల సూర్యనారాయణ మాస్టర్, పొన్నాడ అప్పారావు మాస్టర్, పాతపట్నం రామ్మోహన్, ఏపీఎస్ రాజు, ఎం.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

51వ వార్డులో..

జీవీఎంసీ 51వ వార్డు మాధవధార వుడా కాలనీలోని సెంట్రల్ పార్కులో వుడా కాలనీ రెసిడెన్సియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహాత్ముడి విగ్రహానికి ముఖ్య అతిథి కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ పూలమాల వేసి నివాళులర్పించారు. అసోసియేషన్ సభ్యులు బి.తిరుమలరావు, పప్పల లక్ష్మణ్, ధర్మావతి, వరలక్ష్మి, నాగమణి, గణేష్, సాధు, బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

కేవీ విద్యార్థుల దండి మార్చ్


దండి సత్యాగ్రహం సన్నివేశాన్ని ప్రదర్శిస్తున్న కేంద్రీయ విద్యాలయ ప్రైమరీ విద్యార్థులు

తాటిచెట్లపాలెం: తాటిచెట్లపాలెం జాతీయ రహదారి సమీపంలోని కేంద్రీయ విద్యాలయ వాల్తేర్‌లో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులు గాంధీజీ నడిపించిన దండి సత్యాగ్రహం సన్నివేశాన్ని ప్రదర్శించి ఆకట్టుకున్నారు. గాంధీజీ ఆచరించిన అహింస నినాదాన్ని అనుసరించాలని ప్రిన్సిపాల్ కమల్‌జీత్ పిలుపునిచ్చారు. ప్రైమరీ స్కూల్ హెచ్‌ఎం వి.ఎం.శైలజ, కల్చరల్ కో ఆర్డినేటర్ వై.విజయలక్ష్మి, సంగీతం టీచర్ త్యాగరాజ్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.


50వ వార్డులో నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్, నాయకులు


సెంట్రల్ పార్కులో నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ, స్థానికులు


ఫోర్త్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో మహాత్ముడికి నివాళులర్పిస్తున్న సీఐ విజయకుమార్, ఎస్‌ఐ, సిబ్బంది


మధురానగర్ హైస్కూల్‌లో గాంధీజీ విగ్రహం నివాళులర్పిస్తున్న డిప్యూటీ డీఈవో గౌరీశంకర్


వైశాఖి స్పోర్ట్స్ పార్కులో గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వరప్రసాద్, జగన్నాథం

'ఆరోగ్య సురక్ష' శిబిరాలకు యూపీహెచ్‌సీలు సిద్ధం


ఇందిరానగర్ ఆరోగ్య కేంద్రం వద్ద జెడ్సీ కృష్ణ, అధికారులు

కంచరపాలెం: జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు పక్కాగా నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు జీవీఎంసీ జోన్–5 కమిషనర్ ఆర్.జి.వి.కృష్ణ తెలిపారు. జోన్–5కు సంబంధించిన నియోజకవర్గాల్లో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రా(యూపీహెచ్‌సీ)లను సిద్ధం చేశామని చెప్పారు. పబ్లిక్ హెల్త్, వైద్య అధికారులతో సోమవారం జెడ్సీ సమీక్షించారు. పబ్లిక్ హెల్త్ ఏఎంహెచ్‌వో డాక్టర్ సునీల్ కుమార్, ఇతర సిబ్బందితో కలిసి జోన్‌లోని పలు వార్డుల్లో ఆయన పర్యటించారు. బాపూజీనగర్, ములగాడ, కంచరపాలెం(ఆర్పీ పేట), కప్పరాడ, రైల్వే న్యూకాలనీ, నరసింహనగర్, ఇందిరానగర్, శివనగర్, విద్యుత్‌నగర్(ఎన్‌జీజీవో కాలనీ), అంబేడ్కర్ కాలనీ, భవానీ గార్డెన్స్, ఏఎస్సార్ నగర్, గాంధీజీ వీధి(మల్కాపురం)యూపీహెచ్‌సీల్లో వైద్య సిబ్బంది చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ నెల 4 నుంచి వైద్య శిబిరాలు ప్రారంభమవుతాయని, జోన్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జెడ్సీ కోరారు.

మా వాకర్స్ క్లబ్ వితరణ


లయోలా వృద్ధాశ్రమ నిర్వాహకుడికి సరకులు అందిస్తున్న బాలచెన్నయ్య, క్లబ్ సభ్యులు

మురళీనగర్: మురళీనగర్ మా వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. గాంధీ జయంతి సందర్భంగా పెందుర్తి సమీపంలోని లయోలా వృద్ధాశ్రమం, సుజాతనగర్‌లోని ఆకార్ బాలికల సంరక్షణ కేంద్రాలను సభ్యులు సందర్శించారు. అక్కడ ఆశ్రయం పొందతున్న వారికి రూ.25 వేల విలువ చేసే ఎనిమిది రకాల నిత్యావసర సరకులు, రెండు రకాల పళ్లు నిర్వాహకులకు అందించారు. కార్యక్రమంలో క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు పల్లా చంద్రమౌళి, పూర్వపు అధ్యక్షుడు అన్నెపు దామోదరరావు, ప్రస్తుత అధ్యక్షు బాలచెన్నయ్య, కార్యదర్శి అప్పలకొండ, కమిటీ సభ్యులు సతీష్, మోహన్, ప్రకాష్, భానుప్రకాష్, సత్యనారాయణ, రామారావు, నరసింగరావు, సర్వరాజు పాల్గొన్నారు.

వేధింపులతో మహిళ ఆత్మహత్యాయత్నం

మర్రిపాలెం: ఫైనాన్స్ కంపెనీ సిబ్బంది వేధింపులు తట్టుకోలేక ఓ మహిళ ఆత్మహత్యాయత్నం చేసుకున్న ఘటన కంచరపాలెం ఐదో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. వివరాలిలా.. మురళీనగర్‌లో నివసిస్తున్న పినగం లీలాగాయత్రి అనే మహిళ గతంలో ఎన్ఏడీ ప్రాంతంలోని ఓ ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీలో లోన్ సహాయంతో కారు కొన్నారు. రెండేళ్ల పాటు ఎటువంటి ఇబ్బంది లేకుండా లోను కట్టేశారు. ఈ క్రమంలో కొంతకాలం కిందట ఆమె సోదరుడు కోటేశ్వరరావు కారు అడిగి తీసుకెళ్లారు. అతడు దానిని తన స్నేహితుడికి వ్యక్తిగత అవసరాల కోసం ఇచ్చాడు. కారు తీసుకున్న సదరు మణికంఠ దానిని తాకట్టు పెట్టేశారు. విషయం తెలుసుకున్న బాధితురాలు ఫైనాన్స్ కట్టడం ఆపేశారు. అప్పటి నుంచి లీలాగాయత్రిని ఫైనాన్స్ కంపెనీ వారు తరచూ వేధిస్తున్నారు. ఈ క్రమంలో ఆమె గత నెల 27న మూడో పట్టణ పోలీస్ స్టేషన్‌లో కారు తాకట్టు పెట్టిన వ్యక్తిపై ఫిర్యాదు చేశారు. ఆ విషయాన్ని ఫైనాన్స్ కంపెనీకి తెలియజేశారు. ఫైనాన్సియర్లు దుర్భాషలాడటంతో మనస్తాపం చెందిన లీలాగాయత్రి గత నెల 28న ఆత్మహత్యాయత్నం చేశారు. గమనించిన కుటుంబ సభ్యులు ఆమెను ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. ఆమె భర్త అనిల్‌కుమార్‌తో కలిసి ఆమె సోమవారం కంచరపాలెం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు వివరాలను సేకరించి విచారణ చేపట్టారు.

అందరి సహకారంతో కాలుష్య నియంత్రణ


ఆటోలో జీవీఎంసీ గాంధీ పార్కు వద్దకు చేరుకున్న మేయర్ హరివెంకటకుమారి

దాబాగార్డెన్స్: కాలుష్య నియంత్రణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ పిలుపునిచ్చారు. నగర కాలుష్య నియంత్రణలో భాగంగా సోమవారం మేయర్ తన క్యాంపు కార్యాలయం నుంచి ప్రజా రవాణా ఆటోలో ప్రయాణించగా, జీవీఎంసీ కమిషనర్ విద్యుత్ వాహనంపై ప్రయాణించి జీవీఎంసీ సెంట్రల్ పార్క్ వద్ద గల మహాత్మా గాంధీ విగ్రహం వద్దకు చేరుకుని.. జాతిపిత, లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారు.

పురస్కారాలకు విద్యార్థులు దరఖాస్తు చేసుకోండి

ఎంవీపీ కాలనీ: కళావేదిక సంస్థ ఆధ్వర్యంలో నవంబర్ 14న చిల్డ్రన్స్ డే వేడుకలను నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా వివిధ రంగాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు, పురస్కారాలు అందించనున్నట్టు కళావేదిక కార్యదర్శి నండూరి రామకృష్ణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ అంశాల్లో నిష్ణాతులైన 6వ తరగతి నుంచి ఇంటర్మీడియెట్ వరకు గల విద్యార్థులు ఈ నెల 15వ తేదీలోపు తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. 99635 90368, 85228 99458 నంబర్లలో సంప్రదించాలన్నారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు


నృత్యం చేస్తున్న మహిళలు

సీతంపేట: అక్కయ్యపాలెంలోని మదర్ ఇండియా వెల్ఫేర్ ట్రస్టు కార్యాలయంలో సోమవారం మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రిల జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షుడు మళ్ల వెంకటరావు పూలమాలలతో గాంధీజీ, శాస్త్రి చిత్రపటాలకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ట్రస్టు మహిళా, సాంస్కృతిక విభాగం ప్రతినిధి సత్యమాధవి ఆధ్వర్యంలో గాంధీజీపై పాటలు పాడారు. నృత్యరూపంలో గాంధీజీ గురించి వివరించి ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో రచయిత్రి వరలక్ష్మి, శ్రీకృష్ణ విద్యామందిర్ హెచ్‌ఎం రాధాకృష్ణ, మళ్ల లక్ష్మి, బండే వెంకటేశ్వరరావు, సునీత, భార్గవి, రూప, వెంకటరావు, గాయనీ గాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రేపటి నుంచి జిల్లాలో శౌర్య జాగరణ యాత్ర

సీతమ్మధార: యువతలో దేశభక్తి విలువలు పెంపొందించేలా దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న శౌర్య జాగరణ యాత్ర జిల్లాలో ఈ నెల 4 నుంచి 10 వరకు జరుగుతుందని విశ్వహిందూ పరిషత్ విశాఖ నగర ఉపాధ్యక్షుడు నారాయణరావు తెలిపారు. గురుద్వారా దరి ఒక హోటల్‌లో సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ యాత్ర దేశవ్యాప్తంగా ఐదు లక్షల గ్రామాల్లో చేపడుతున్నారన్నారు. విశ్వహిందూ పరిషత్ ఆవిర్భవించి 60 ఏళ్లు కావస్తున్నా సందర్భంగా యాత్ర కొనసాగుతుందని చెప్పారు. దేశభక్తుల త్యాగాలను నేటి తరానికి తెలియజేయడమే యాత్ర ఉద్దేశమని పేర్కొన్నారు. తగరపువలస, ఆనందపురం, భీమిలి, సింహాచలం, విశాఖ సిటీ, గాజువాక, స్టీల్‌ప్లాంట్, అనకాపల్లిలో యాత్ర జరుగుతుందని వివరించారు. సమావేశంలో నగర కార్యదర్శి అప్పలరాజు, రాష్ట్ర మఠ్ మందిర్ టోలిపుడి పెద్దిశర్మ, టి.పి.వెంకటేశ్వర్లు, బీజేపీ ధార్మిక సెల్ రాష్ట్ర కో–కన్వీనర్ విజయఫణి, రవీంద్ర పాల్గొన్నారు.

నేర నియంత్రణలో భాగస్వాములు కండి


ప్రజలకు అవగాహన కల్పిస్తున్న సీఐ సాయి

మర్రిపాలెం: నేరాల నియంత్రణలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కంచరపాలెం ఐదో పట్టణ సీఐ ఎస్.సాయి పిలుపునిచ్చారు. కైలాసపురం, కస్తూరినగర్ తదితర ప్రాంతాల్లో నేర నియంత్రణపై సోమవారం రాత్రి స్పెషల్ డ్రైవ్ నిర్వహించి స్థానికులకు అవగాహన కల్పించారు.ఆయా ప్రాంతాల్లో అపార్ట్‌మెంట్ వాసులతోపాటు స్థానికులు సంఘాలుగా ఏర్పడి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. తద్వారా నేరాలకు పాల్పడే వారిని త్వరితగతిన గుర్తించి నియంత్రించవచ్చన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఐ రవికిషోర్, పెద్ద ఎత్తున స్థానికులు పాల్గొన్నారు.

పబ్లిక్ డిమాండ్

ప్రమాదకరంగా కల్వర్టు


జ్యోతినగర్ వద్ద కల్వర్టుపై విరిగిన సిమెంటు పలక

కంచరపాలెం: జీవీఎంసీ 54వ వార్డు 104 ఏరియా జ్యోతినగర్ బీఆర్‌టీఎస్ రహదారిలో కల్వర్టుపైన సిమెంటు పలకలు విరిగి ప్రమాదభరితంగా మారాయి. మర్రిపాలెం నుంచి ఇండస్ట్రియల్ ఎస్టేట్ వరకు గల కల్వర్టులపై చెత్తాచెదారం, పూడికలు తొలగించేటప్పుడు సక్రమంగా వేయకపోవడంతో పలకలు ధ్వంసమవుతున్నాయి. అటుగా ఫుట్‌పాత్‌పై నడిచే పాదచారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. సంబంధిత అధికారులు పరిశీలించి ఈ సమస్యను పరిష్కరించాలి.

– వెంకటలక్ష్మి, జ్యోతినగర్